## 8

*రూపాంతరపు జీవితము*
*ప్రేమించు జీవితమైయుంటుంది*

# లోకంలో మహా ఘనమైన కార్యం

## (1 కొరింథీయులకు 13)

"నేడు లోకానికి అవసరమయ్యింది ప్రేమ, మధురప్రేమ. ఆ ఒక్క విషయమే అత్యల్పంగా లభిస్తుంది" అంటూ ఒక పాట నడుస్తుంది. దానితో మనం ఏకీభవిస్తాం. విస్తారమైన పర్వతాలు లోయలు, పొలాలు ఉన్నాయి; ఎన్నో యిండ్లు గుహలు రహదారులు మరియు దుకాణాలున్నాయి; అనేకంగా ఎన్నో రకాల యింటి సామాగ్రి ఉంది – రెఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు; ఎంత ఎక్కువైన నేరం, అబద్ధ మాడడం, దొంగిలించడం, విశ్వాసఘాతకం ఉంది. అయితే ఎల్లవేళ్లలా బహు తక్కువైన ప్రేమ ఉంది! క్రైస్తవునికి చాలినంత ప్రేమ ఎన్నడే ఉండదు ఎందుకంటె ప్రేమ లోకంలో మహా ఘనమైనది. 1 కొరింథీయులకు 13లో పౌలు చెప్పే పాయింటది, ప్రేమపై గొప్ప అధ్యాయమది.

అధ్యాయం 12లో పౌలు పరిశుద్ధాత్మయొక్క అద్భుత వరాలను చర్చిస్తున్నాడు. ఆ అధ్యాయాన్ని ముగించుతూ, "ఇదియుగాక సర్వోత్తమమైన మార్గమును మీకు చూపుచున్నాను" అని పౌలు అన్నాడు. ఆ సర్వోత్తమమైన మార్గమే ప్రేమమార్గం. అద్భుత వరాలు ఎంతగొప్పవైనా, ప్రేమ అంతకంటె గొప్పది! వాస్తవానికి, ప్రేమ శ్రేష్ఠమైనది మాత్రమే కాదు, అది సర్వోత్తమమైనదంటూ, దానికి మూడు కారణాలు తెలిపాడు:

### ప్రేమ లోకంలో మహా ఘనమైనది ఎందుకంటె అదిలేకుంటే దేనికే విలువ ఉండదు (1 కొరింథీయులకు 13:1-3)

ఈ వచనాల్లో పౌలు వర్ణించే మనిషిని చిత్రించు, అతడు అనర్గళంగా మాట్లాడ గలవాడు. అతనికి పరిశుద్ధాత్మయొక్క అద్భుత వరాలున్నాయి. అతనికి ప్రవచన వరముంది; అతనికి మర్మాలు అర్థమౌతాయి; అద్భుతమైన తెలివి ఉంది; అతడు మహాగొప్ప విశ్వాసి – గొప్ప విశ్వాసం; అది పర్వతాలనే పెకలింపగల విశ్వాసం. అతడు ఔదార్యంగా యిస్తాడు; తనకు కలిగినదంతా యిస్తాడు. చివరిగా అతడు తన్నుతానే త్యాగం చేసికొంటాడు కాల్చబడుటకు తన శరీరాన్నే అప్పగిస్తాడు.

ఆలాటి ఒక మనుష్యుని ఊహించి చూడు: వక్త, వరాలుగలవాడు, గొప్ప తెలివిగలవాడు, గొప్పవిశ్వాసి; సమస్తాన్ని యిచ్చే మనిషి, తన్నుతానే యిచ్చివేసుకొనే

వాడు! అతడు అద్భుతమైన మనుష్యుడని మనమంటాం! ఎంతగొప్ప క్రైస్తవుడు! అయితే అతని గూర్చిన మరో విషయముంది: అతడు యితరులను ప్రేమించడు! అప్పుడు పౌలు అతని గూర్చి ఏమంటున్నాడు? అతని ప్రకటన, ఉపదేశం వ్యర్థం; అతడు కేవలం మ్రోగెడి కంచును గణగణలాడు తాళమునైయుంటాడు అతడు సాధించగలిగేది ఏదీ ఉండదు. అతడు వట్టివాడు! అతని మంచిపనులన్నిటివలన అతనికి ప్రయోజనమేమియు ఉండదు! ఆలాటి వాన్ని మనం చూచి: "ఇతడు గొప్పవాడు కాడా!" అని అనుకుంటాం! అయితే దేవుడు అతని వైపుచూచి, "అతడు వట్టివాడు" అని అంటాడు.

ప్రేమలేకుండ నీవు చేసే దేనికిని విలువ ఉండదు. నీవు వక్తవు కావచ్చు, వరముల గలవాడవు కావచ్చు, తెలివిగలవాడవే కావచ్చు, నమ్మకమైన వాడవే కావచ్చు. కాని ప్రేమలేకుంటే, అదంతా సాధించ బోయేది ఏదియు ఉండదు, నీవు ఎన్నిక లేనివాడవే. నీవు ఔదార్యముగలవాడవును, త్యాగశీలుడవే అయ్యుండవచ్చు. నీతో సహ, నీవు సమస్తాన్ని యిచ్చేవాడవే అయ్యుండవచ్చు, కాని తప్పుడు ఉద్దేశంతో నీవు వాటిని జరిగించినట్టయితే, ప్రేమతో కాకపోయినట్టయితే, అది నీకు ఏ ప్రయోజనముండదు. ప్రేమలేకుంటే, దేనికిని విలువ ఉండదు. అద్భుత వరాలలో ఒంటరిదాని గూర్చి గాని, అన్నియు కలిసి కట్టుగా ఉన్నవాటిని గూర్చి గాని నీవు ఈ విషయం చెప్పలేవు సరిగదా మరియింకా ఏ యితరమైన దాని గూర్చియైనా యిలా చెప్పలేవు. అందువలన ప్రేమ లోకంలో మహా ఘనమైన కార్యమైయుంది.

## లోకంలో ప్రేమ మహా ఘనమైనది ఎందుకంటె అందులో అనేక సద్గుణాలు చేర్చబడ్డాయి (1 కొరింథీయులకు 13:4-7)

ప్రేమయొక్క గుణగణాల జాబితాను చదువుతుండగా పలువిషయాలు మనం నేర్చుకుంటాం.

### అద్భుత వరాలకంటె ఎందుకు ప్రేమ గొప్పదో నేర్చుకుంటాం

మొదటి శతాబ్దపు అద్భుత వరాలన్నిటికంటెను ప్రేమ ఎందుకు గొప్పదో రెండు కారాణాలు యిక్కడ యివ్వబడ్డాయి.

ప్రేమ ఎందుకు గొప్పదంటే, ఒక క్రైస్తవుని జీవితంలో అద్భుత వరాలు పుట్టించలేని గుణగణాలను ప్రేమ పుట్టిస్తుంది. "ప్రేమ దీర్ఘకాలము సహించును, దయచూపించును, ప్రేమ మత్సర పడదు; ప్రేమ డంబముగా ప్రవర్తింపదు, అది ఉప్పొంగదు …" అంటూ పౌలు తెలిపాడు. అయితే ఏ ఒక్క ఆత్మ సంబంధ వరమును గూర్చిగాని, లేక అద్భుతవరాల విధానం అంతటిని గూర్చిగాని నీవు ఈ విషయాన్ని చెప్పలేవు.

మరొక కారణాన్నిబట్టికూడా ప్రేమ శ్రేష్ఠమైనదే. కొరింథీ సంఘ సమస్యలో అద్భుత వరాలు ఒక భాగమైయున్నాయి, కాని ప్రేమ పరిష్కారానికి తాళపు చెవియైయుంది. అద్భుతవరాలు వివాదానికి మూలమయ్యాయి. ఎవరికి సర్వోత్తమమైన వరమున్నదో అనేదాన్ని గూర్చి వారు తర్కించుకొంటున్నట్టు అధ్యాయాలు 12, 14నుండి మనం తెలిసికొంటాం. తమకు శ్రేష్ఠమైన వరమున్నదని తలంచుకునే వారు తక్కువైన

వరమున్నట్టు భావింపబడేవారిని తక్కువగా చూడనారంభించినట్టున్నారు. తక్కువైన వరములున్నట్టు తలంచుకొనేవారు, అది అవసరమైనట్టు భావించినట్టున్నారు. పైగా అద్భుతవరాలలో కొరింథీ సంఘం తక్కువ లేకయున్నా, అన్ని రకాలైన ఆత్మ సంబంధమైన సమస్యలతో నలు మూలల సతమతమౌతూ ఉంది. ఆత్మయొక్క అద్భుత వరాలుకాదు, గాని ప్రేమయే వారి ఆత్మ సంబంధమైన సమస్యలకు పరిష్కారమైయుంది!

ప్రేమ వారి సమస్యలను తీర్చగలదు; ఎలాగంటే, ఉదాహరణకు, కొరింథులోని క్రైస్తవులు అసూయపరులుగా లేక డాంబికులుగా ఉండకపోయినట్టయితే, వారికి కలిగియున్న వరాలలో వారికి వ్యత్యాసం ఉండేది కాదు. వారు స్వార్థం లేనివారైయుండనట్ట యితే, విగ్రహార్పితాలు తినవచ్చు లేదా అనే విషయాన్ని గూర్చి తలంచినప్పుడు, వారు ఒకరి నొకరు ఆలోచించుకునే వారే గాని వారి సొంత వాంఛలను ఆలోచించేవారు కారు. దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమందు సంతోషించేవారై యున్నట్టయితే, సంఘంలో పాపాన్ని సహించ గలిగే వారే కాదు. వారు సహించేవారు, దయ చూపేవారైయున్నట్టయితే, త్వరగా కోపపడేవారో లేక రోషాన్ని ప్రదర్శించేవారో కాకపోయినట్టయితే, సంఘంలో అనైక్యత అనే సమస్య పరిష్కరింపబడేదే. అంటే, అద్భుత వరాలే ఎక్కువ కీడు చేసిన సమస్యలను ప్రేమ పరిష్కరిస్తుంది.

### క్రొత్తనిబంధన ప్రేమ ఎట్టిదో మనం నేర్చుకుంటాం

"ప్రేమ" అనే పదాన్ని మనం అనేక విధాలుగా ఉపయోగిస్తాం: "నేను నా భార్యను ప్రేమిస్తాను"; "నా స్నేహితులను ప్రేమిస్తాను"; "నా కుక్కను ప్రేమిస్తాను"; "నేను నా దేశాన్ని ప్రేమిస్తాను"; "సమానమైన తీపుతో నేను మామిడి రసాన్ని యిష్టపడతాను" అని మనం అనవచ్చు. కాని ప్రేమను గూర్చి మనం మాట్లాడునప్పుడెల్లను, ఒక ఉద్వేగం, ఒక మనోభావం అనే తలంపు కలిగియుంటాం.

దీనికి భిన్నంగా, 1 కొరింథీ 13లో "ప్రేమకు" ఉపయోగింపబడిన పదం *agape,* ఈ గ్రీకు పదానికి ఉద్వేగపు భావన ఏదైనా ఉంటే, అది స్వల్పమైయుంటుంది, ప్రాథమికంగా *agape* ఒక ఫీలింగుగాని, ఉద్వేగం గాని కాదు. ఆ వాస్తవాన్ని ప్రదర్శించే ఒక మార్గం ఏమంటే – ప్రేమించుడని మనం ఆజ్ఞాపించబడ్డాం. ఫీలింగ్ ఆజ్ఞాపించబడడానికి వీలుండదు. ఆజ్ఞలు చిత్తానికి సంబోధించబడ్డాయి, అందువలన, మనం కలిగియుండాలని చెప్పబడిన ప్రేమ ఉద్వేగం (emotion) కాదు, గాని మనం యిష్టపడి చేసే ఏదేని ఒకటైయుంది. ప్రేమకు ఫీలింగ్స్‌తో సంబంధమున్న లేకున్నా దానికి చిత్తముతో సంబంధముంది. అందువలన, *agape* అంటే, తీర్మానించుకున్న మంచి యిష్టాన్ని, నీవు ప్రేమించే ఎవరికైనా మేలుచేయాలనే తీర్మానం అనేలాటి భావమిస్తుంది.

గనుక, "ప్రేమంటే" కేవలం యితరులను గూర్చిన *ఫీలింగ్స్* ఉండడమని అర్థంకాదు; ప్రేమగల విధానంలో యితరులపట్ల *నడచుకొనడమైయుంది.* వారిని సహించడం, వారి పట్ల దయగా ఉండి, స్వార్థరహితంగా ప్రవర్తించడం, అమర్యాదగా, మోటుగా లేక విసికించేలా నడుచుకొన నిరాకరించాలి. ఈ భావంలో, మనకు యిష్టం

లేని వారిని సహితం ప్రేమించవచ్చు. ఇతరులలో అతిశ్రేష్టమైన దానిని వాంఛించవచ్చు, యితరుల యెడల ప్రేమగా నడుచుకోవచ్చు. వారిని మనం లక్ష్యపెట్టక పోయినా, లేక వారి పట్ల ఎలాటి మమకారపు ఫీలింగ్ లేకున్నా ప్రేమించవచ్చు.

## ప్రేమించితే మనం ఎలా మసలుకొంటామో నేర్చుకోవచ్చు

మనం ప్రేమించితే, *సహించుతాం;* యితరులను ప్రేమించుటను వెంటాడుతాం. *మనం దయగా కూడా ఉంటాం;* ఇతరుల ఫీలింగ్‌ల విషయంలో ఆత్రపడక విచారించుతాం. వారి జీవితం తేలికగా ఉండడానికి ఏమిచేయాలో దాన్ని చేస్తాం.

మనం ప్రేమించినట్టయితే, *మనకంటె శ్రేష్ఠమైన వరముగా మనం భావించేది ఒకని కున్నప్పుడు,* లేదా మనం పాత్రులమయ్యే ప్రమోషనో లేక బహుమానమో యితరులు పొందినప్పుడు మనం అసూయపడేవారమైయుండం. లేక మన వరముల విషయంలో *డంబంగా ప్రవర్తించం.* ఉదాహరణకు, మనతో మనమే నింపబడినవారమై యితరుల ఎదుట మన సామర్థ్యాలు మన గొప్పతనాన్నిగూర్చి మనమే డంబంగా మాట్లాడం. *మనం గర్వంగా ఉండం,* అహంభావంగా, రెచ్చిపోయి, అతిశయముతో నిండియుండం. ఇతరులకంటె శ్రేష్ఠులమని మనం అనుకోము.

మనం ప్రేమించినట్టయితే, *అమర్యాదగా ఉండం;* దీనికి అర్థం ప్రేమ మర్యాదగా ఉంటుందని ఒక తర్జుమా అంది. అది స్వప్రయోజనమును విచారించుకొనదు. దేని-కంటెను మించినదేగా, ప్రేమ స్వార్థముతో కూడినదై యుండదు.

మనం ప్రేమించినట్టయితే, *త్వరగా కోపపడేవారంగా ఉండం;* "ప్రేమ తేలి-కగా రేపబడదు" అని KJV అంటుంది. ప్రేమించవలసిన రీతిగా ప్రేమించినప్పుడు, వారిని మానక గాయపరచునట్లు ప్రవర్తింపము సరిగదా, వారిని బాధింపచూడం. *అపకారమును మనస్సులో ఉంచుకొనము;* "ప్రేమ తప్పులను లెక్కించుకొంటూ ఉండదని" ఒక తర్జుమా అంది.

మనం ప్రేమించినట్టయితే: *దుర్నీతి విషయమై సంతోషపడం;* దుర్నీతి విజయాలలో మనం ఆనందించం, మన శత్రువులకు కీడు సంభవించినా సరే. *సత్యమందు మనం సంతోషిస్తాం;* రైటు ఎప్పుడు జయించినా, లేక ఎప్పుడు మేలు జరిగినా, మన శత్రువులైనవారివలన జరిగినా దానిలో మనం సంతోషిస్తాం.

మనం నిజంగా ప్రేమించినట్టయితే: *మన ప్రేమ అన్నిటిని తాళుకొనును;* మనకు ఏ సమస్యలున్నా, ప్రేమించడంలో మనం కొనసాగిస్తాం. మన ప్రేమ అన్నిటిని నమ్ముతుంది. ప్రేమ అనుమానించేది కాదు అని ఒక తర్జుమా అంటుంది. మన ప్రేమ అన్నిటిని నిరీక్షించును. మన మెల్లప్పుడు యితరులయందు అతిశ్రేష్ఠమైనదాన్ని ఎదురు చూస్తుంటాం. *మన ప్రేమ సమస్తాన్ని ఓర్చుకొంటుంది.* మనం ద్వేషింపబడినా లేక హింసించబడినా మనం ప్రేమిస్తునే ఉందాం.

ప్రేమించవలసినట్టుగా నీవు ప్రేమిస్తున్నావా? అలా నీవు చేస్తున్నట్టయితే, అప్పుడు నీ ప్రవర్తన సహనముతోను, దయతోను, మర్యాదతోను, స్వార్థరహితంగాను, మంచితనంగాను ఉంటుంది. ఏ నరుడును పరిపూర్ణంగా ప్రేమించలేడనకు. ఈలాటి

గుణగణాలను సంపాదించుకొంటూ ఈలాటి ప్రేమలోనికి మనం ఎదుకుదాం. అయితే మనం పరపక్వం చెందినప్పుడు, మనం ఈలాటివారమై యుండాలి.

దీన్ని మనమీద ముద్రించడానికిగాను, మరొక సువార్తికుడు చేస్తున్న దాన్ని నేను చేస్తాను. దీన్ని దాదాపు 30 సంవత్సరాల క్రిందట విన్నాను. “దేవుడు ప్రేమయై” యున్నాడు గనుక, ఈ వచనాలలో ప్రేమ అనే చోట దేవుడు అనిపెట్టు అని అతడన్నాడు; “దేవుడు దీర్ఘకాలము సహించును, దయ చూపించును. దేవుడు మత్సరపడడు; దేవుడు డంబముగా ప్రవర్తింపడు, ఆయన ఉప్పొంగడు; అమర్యాదగా నడువడు ...” దేవుడు ఏమైయున్నది క్రీస్తు మనకు కనపరచును గనుక, మరియు ఆయన ప్రేమ జీవితం జీవించారు గనుక “ప్రేమ” స్థానంలో “క్రీస్తు” పేరు ఉంచి నీవు ఈ లేఖన భాగాన్ని చదువవచ్చు: “క్రీస్తు దీర్ఘకాలము సహించును దయచూపించును క్రీస్తు మత్సరపడరు; క్రీస్తు డంబముగా ప్రవర్తించరు; క్రీస్తు ఉప్పొంగరు; అమర్యాదగా నడువరు.”

అయితే క్రైస్తవులు క్రీస్తును పోలి నడుచుకునేవారు గనుక: “క్రైస్తవుడు దీర్ఘకాలము సహించును; దయచూపించును; క్రైస్తవుడు మత్సరపడడు; క్రైస్తవుడు డంబముగా ప్రవర్తింపడు; అతడు ఉప్పొంగడు; అమర్యాదగా నడువడు; స్వప్రయోజనమును విచారించుకొనడు; త్వరగా కోపపడడు; అపకారమును మనస్సులో ఉంచుకొనడు, దుర్నీతి విషయమై సంతోషపడక సత్యమందు సంతోషించును, అన్నిటికి తాళుకొనును, అన్నిటిని నమ్మును; అన్నిటిని నిరీక్షించును, అన్నిటిని ఓర్చును.”

ఏదియెలాగున్నా, దాని అర్థమేమంటే, మనలో ప్రతి ఒక్కరు అలాగుండాలి అని. దాన్ని మరల చదువుదాం. ఇప్పుడు “క్రైస్తవుడు” అనే దాని స్థానంలో “నేను” అనే వ్యక్తిగత సర్వనామాన్ని పెట్టి చదువుదాం “నేను దీర్ఘ కాలము సహింతును, దయ చూపించుదును, నేను మత్సరపడను; నేను డంబముగా ప్రవర్తింపను; నేను ఉప్పొంగను; అమర్యాదగా నడువను; స్వప్రయోజనమును విచారించుకొనను; త్వరగా కోపపడను; అపకారమును మనస్సులో ఉంచుకొనను. దుర్నీతి విషయమై సంతోష పడక సత్యమందు సంతోషింతును. అన్నిటిని తాళుకొందును, అన్నిటిని నమ్ముదును; అన్నిటిని నిరీక్షింతును; అన్నిటిని ఓర్చుకొందును.” అది నమ్రతతోకూడిన అనుభవముగా నేను కనుగొందును. అ వర్ణనకు నేను ఎంతో తగ్గినవాడనైయున్నాను. నీ సంగతి ఏమిటి? ఇంతకు విషయమిది: నేడు మనం ఎంత తక్కువగా ఉన్నట్టు కనబడినా, ఆలాటి ప్రజలుగా మనము ఉండ ప్రయత్నించాలి!

## లోకంలో ప్రేమ మహా ఘనమైనది ఎందుకంటె ప్రేమ ఎన్నటికి అంతమొందదు (1 కొరింథీయులకు 13:8-13)

“ప్రేమ శాశ్వత కాలముండును!” లోకంలో ప్రేమ మహా ఘనమైనదనడానికి యిది యొక కారణం!

అద్భుత వరాలకును ప్రేమకును యిది తారతమ్యం చూపుతుంది. 1 కొరింథీయులకు 12:8-10లో తొమ్మిది వెవ్వేరైన వరములను గూర్చి పౌలు మాట్లాడాడు. 1 కొరింథీయులకు

13:8లో వీటిలో మూడింటిని పౌలు ప్రత్యేకించి చూపి, అవి గతించిపోతాయని ప్రస్తావించాడు. ఈ మూడును గతించిపోతాయని పౌలు సూచించడంలో ఆ తొమ్మిది గతించిపోయేవేనని అతడంటాడు. ఆ మూడు తొమ్మిదింటికి ప్రాతినిధ్యమిస్తున్నట్టు నేను నమ్ముతాను. అద్భుత వరములనే సంపూర్ణమైన ఏర్పాటు గతించిపోతుంది. అయితే ప్రేమ మాత్రమే నిలిచియుంటుంది!

ఈ అద్భుత వరాలన్నీ ఎప్పుడు గతించిపోతాయి? పరిపాకపు సమయాన్ని గూర్చి పౌలు మాట్లాడుతున్నాడు. పరిపూర్ణం కాని దానితో వరములు సంబంధం కలిగియున్నాయి (1 కొరింథీయులకు 13:9). పరిపూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణముకానిది నిరర్థకమగును (1 కొరింథీయులకు 13:10). అద్భుత వరముల విధానం యుక్తవయస్సురాని బాల్యదశవంటిది (1 కొరింథీయులకు 13:11). యుక్తవయస్సు వచ్చినప్పుడు, మనుష్యుడు బాల్యచేష్టలను విడిచినట్టే, యివికూడా విడిచి పోతాయి (1 కొరింతీయులకు 13:11). అద్భుత వరముల విధానం అద్దములో చూచినదాని పోలినది, ముఖాముఖిగా చూచినట్టి తేటైన అనుభూతిని యివ్వదు (1 కొరింథీయులకు 13:12). పరిశుద్ధాత్మ యొక్క అద్భుత వరములు ఉనికిలో ఉండడం – పరిపక్వం రాని స్థితిని సూచిస్తుంది – పాక్షికమైన గ్రహింపగల సమయం, పరిపక్వం వచ్చినప్పుడు పూర్ణమైన గ్రహింపువచ్చిన సమయం (1 కొరింథీయులకు 13:12).

ఈ యుక్త వయస్సు వచ్చే సమయం ఎప్పుడు? క్రీస్తు తిరిగివచ్చినప్పుడు వస్తుందని కొందరు తలంచుతారు. “పరిపూర్ణమైనది వచ్చినప్పుడు” అని వచనం 10లో ఉన్నదాన్ని – క్రీస్తుకు సూచించినట్టు వారు నమ్ముతారు – క్రీస్తు వచ్చినప్పుడు అని అది అన్నట్టు తలంచుతారు. ఈలాటి వ్యాఖ్యానానికి అనేక సమస్యలున్నాయి. ఒకటేమంటే, ఆ పదం నపుంసక లింగంలో ఉంది. “పరిపూర్ణమైనది వచ్చినప్పుడు” అనేది అక్షరార్థమైన తర్జుమా. పౌలు క్రీస్తును నపుంసక లింగంలో సంబోధిస్తాడనేది జరుగని పని. మరో సమస్య ఏమంటే, ఈ సందర్భంలో అద్భుత వరముల స్థితి చాలనిదియైయున్నట్టు పౌలు చూప ప్రయత్నించాడు. అద్భుత వరముల ఏర్పాటంతా క్రీస్తు రెండవ రాకడ వరకు నిలిచి యుంటుందని అతడని యుండినట్టయితే, అతడు తన ఉద్దేశాన్ని ఓటమి పాలుచేసియుండేవాడే! రెండవ రాకడ తరువాత అద్భుత వరాలు ఉంటాయో ఉండవో అనేదానిలో కొరింథీయులకు వచ్చిన తంటా ఏముంది? ఆలాటి వరాలు ఈ జీవిత కాలంలో ఉంటే అంతేచాలు. ఆ వరాలు దీర్ఘ కాలం ఉంటాయని వారు విన్నట్టయితే ఆనందించేవారు. “ఆ వరముల మీద ఆనుకోవడం ఎంత అవివేకమో చెప్పనియ్యండి. అవి యింకా ఒక రెండువేల సంవత్సరాలలో లేక క్రీస్తు తిరిగి వచ్చేవరకో ఉంటాయని” పౌలు చెప్పియుండేవాడు కాదనుకుంటా. ఈ రెండు కారణాలవలన, క్రీస్తు రాకడను సూచించే వీలు ఉండదు.

ఇంతకు పౌలు ఏమి సూచిస్తున్నాడు? సంఘం ఈడుకురావడానికి! సంఘము దాని బాల్య దశలో ఉంది; అది ఒక శిశువువలె ఉంది. తన బాల్యదశగుండా వెళ్ళుతుండగా సంఘానికి అద్భుత వరాలు అవసరమయ్యాయి. ఆ బాల్యదశ అంతా తీరిపోయినప్పుడు, దేవుని ప్రత్యక్షత అంతా అది పొందినప్పుడు, దానికి యికను అద్భుత వరాలు

అవసరముండదు. పరిపూర్ణమైనది వచ్చినప్పుడు, అనేది సంఘము ఈడువచ్చినప్పటిని సూచిస్తుంది.

అయితే గుర్తుంచుకోవలసిన ప్రాముఖ్యమైన విషయమేమంటే, అద్భుత వరములు గతించిపోవలసియుండగా, సంఘం ఈడుకు వచ్చిన తరువాతకూడా ప్రేమ కొనసాగవలసియుంది!

1 కొరింథీయొక్క తరువాత భాగంకూడా ప్రేమతో విశ్వాసం, నిరీక్షణలకున్న తారతమ్యం చూపబడింది, "ప్రేమ శాశ్వతకాలముండును" అనేదాన్ని గమనించు; అద్భుత వరాలు గతించిపోతాయని అతడన్న తరువాత, చివరిగా యిలా అంటున్నాడు: "కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును"! ఈ అద్భుత వరాలు నిలిచిపోయాక, విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ అనే ఈ మూడూ నిలిచియుంటాయి. ఆత్మ సంబంధమైన వరాలను విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ అనేవి అధిగమించినవై యుంటాయి.

అయితే, "వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే"నని పౌలు అంటాడు. విశ్వాసము, నిరీక్షణ కంటెను ప్రేమ ఎందుకు శ్రేష్ఠమైనది? అనేక జవాబులుండవచ్చు. విశ్వాసము నిరీక్షణ అనేవాటికంటే ప్రేమ శ్రేష్ఠమైనది అనడానికి సందర్భంలో కారణమేమైయుంటుందంటే, విశ్వాసము, నిరీక్షణ గతించిపోయిన తరువాతకూడ ప్రేమ నిలిచియుంటుంది.

క్రీస్తు తిరిగి వచ్చినప్పుడు, విశ్వాసంతో నిరీక్షణతో పనియుండదు. మనం ఎవరియందు నమ్మిక ఉంచామో ఆయనను మనమందరం చూస్తాం. విశ్వాసంలో చూడనిది యిమిడియున్నందున, చూచునది చూడని దానికి తేడా ఉంటుంది. (హెబ్రీయులకు 11:1; 2 కొరింథీయులకు 5:7.) పైగా, క్రీస్తు వచ్చినప్పుడు, నిరీక్షణ దాని నెరవేర్పును కనుగొంటుంది. దేనికొరకు మనం నిరీక్షించామో దాన్ని పొందిన పిమ్మట, యింక నిరీక్షణ ఉండదు (రోమా 8:24, 25). అయినా, క్రీస్తు వచ్చినప్పుడు, ప్రేమకు అంతముండదు. అప్పుడు మరియు నిత్యత్వమంతటిలో, మన ప్రభువును, దేవుని, పరిశుద్ధులను ప్రేమించుతూ ప్రేమింపబడుతూ ఉంటాం. నేడు ఎలాగో ఆలాగే నిత్యత్వమంతటిలో ప్రేమ బహు ప్రశస్తమైనదై యుంటుంది. క్రీస్తు రాకడతో విశ్వాసము, నిరీక్షణ అంతరించిపోగా, ప్రేమ నిలిచియుంటుంది. విశ్వాసము నిరీక్షణ ఎంత గొప్పవైనా, ప్రేమ వాటికంటెను శ్రేష్ఠమైనది. లోకంలో ప్రేమ మహా ఘనమైనది.

## ముగింపు

1 కొరింథీయులకు 13లో, లోకంలో ప్రేమ మహా ఘనమైనది అనేది పౌలు యొక్క సందేశమైయుంది. ఇంతకు ప్రశ్నేమంటే: ప్రేమ మనకు మహా ఘనమైనదా?

సంఘానికి ప్రేమ మహా ఘనమైనదై యుందా? ప్రేమ సంఘము చాలినంత ప్రాధాన్యతను నిలుపుతుందా? ఇతరులు ఎక్కువగా దానిపై ప్రసంగించుతారు గనుక మనము ఆ అంశాన్ని అశ్రద్ధచేయ మొగ్గుచూపుతున్నావా? మన ప్రసంగంలో మనం దాన్ని నిర్లక్ష్యం చేయనియెడల, ఆచరణలో దాన్ని అలక్ష్యం చేస్తున్నామా? ప్రేమించువారుగా, సహవాసాన్ని లక్ష్యపెట్టేవారంగా, ఒకరియెడల ఒకరికి అక్కర కలిగినవారంగా యితరుల యెడల అక్కర చూపే వారంగా ఉన్నామా? మనం అలా

ఉండాలి.

మన వ్యక్తిగత జీవితాలలో ప్రేమ సర్వోత్తమైనదా? జనులు సత్యానికి, లేఖన జ్ఞానానికి, అవిశ్వాసుల వివాదాలను లయపరచ సామర్థ్యంగలవారైయుండ తమ్మును తాము అప్పగించుకొని యుండవచ్చు. ప్రేమకు కాకపోవచ్చు, పాండిత్యంలో మనకు మహా వీరులు కావాలి, సత్యానికి చాంపియన్లు; విశ్వాస వీరులు మనకు కావాలి; కాని ప్రేమయందుకూడా మనకు శూరులు కావాలి! వారిని మనం కలిగియున్నామా? అతి ప్రాముఖ్యమైనది, ప్రేమలో 1 కొరింథీయులకు 13లో వర్ణించిన విధంగా ప్రేమంటే వ్యక్తిగా ఉండడానికి నీ ప్రాధాన్యతల జాబితాలో ప్రేమను అన్నిటికంటే ఎత్తు స్థానంలో ఉంచావా?

ప్రేమ మొదటిగా దేవునివైపు మరల్చబడాలి. మొదటి ఆజ్ఞ నీ దేవుని ప్రేమించు మనేది. నీవు ఆయనను ప్రేమించినట్టయితే, ఆయన ఆజ్ఞలకు నీవు లోబడతావు.